
# ఓంకారం




లత

అసుర సంధ్య రక్తపు జల్లులా కనిపిస్తున్న వేళ-కోకిల కూతలు కూడా కాకి కూతలులా వినిపిస్తున్న వేళ-అధునిక కవిత్వం ఆకలి బాధలా నినదిస్తున్న వేళ మర్రి చెట్టు తల విరబోసిన తాటకిలా నిలుచుని ఉంది.

ఆ మర్రి కింద అన్నార్తుల కేకలు ఓంకారంలా ధ్వనిస్తున్నాగాని ఆ ప్రాంతంలో భగవంతుడు బధిరుడయ్యాడు. కాని ఒక కారు హారన్ మాత్రం ఆ అన్నార్తుల చెవుల్లో కరిగించిన సీసం పోసినట్లు ధ్వనించింది.

"ఓయ్ బాబోయ్"

"ఓ తల్లోయ్!"

"రషీద్ కారాపు ఎవరిక్కడ ? హిప్పీలులాగా ఉన్నారు. వాళ్ళు జపం చేస్తున్నారులాగా ఉంది. ఓంకారం వినిస్తున్నది. కనుక్కురా?" అన్నాడు ఆ కారులో పెద్ద మనిషి. ఆయన వయసు అరవయిదాటినయ్. ఎమ్మెల్యేలాల్చీ, పంచా, కళ్ళజోడు, టోపీ, ఈవీ ఉన్నట్లే కనిపిస్తున్నాయి. డ్రయివరుకి చెప్పాడు గాని డ్రయివరు వెంట తనూ

సాయం సంధ్య రక్తపు జల్లులో ఆయన అప్పుడే రక్తాభిషేకం చేసిన కాల భైరవుడిలా కనిపించాడు ఆ ఇద్దరి కళ్ళకూ. ఆ అన్నార్తుల ఆకలి ప్రస్తుతపు ఘోర కలీ— మధ్య యుగాల ఇమిటేషన్ వల్లకాటి యుగపు పదే పదే పాటలలో కలీ-ఏకమై ఒకే ఒక ఓంకారంగా భావిస్తున్నాయి.

"అమ్మా ! సీతమ్మ తల్లీ ఆకలి."

ఆ కేక అన్ని అడ్డంకులూ దాటి గగనాన్ని అధిగమించి అన్నపూర్ణను చేరలేదు. కాని ఆ కేకకి పెద్ద మనిషి కదిలిపోయినాడు.

"మాతా ! అన్నపూర్ణేశ్వరీ ! ఆకలి"

ఈ కేక 18వ శతాబ్దంలోని అన్నపూర్ణా డొక్కా సీతమ్మగారి ఆత్మకు అందితే వాళ్ళ ఆకలి తీరేది. కాని ఆ కేకకి మేకలు బెదిరి పారిపోయినయి.

"ఎవరు మీరు" పెద్ద మనిషి అడిగాడు?

"మనుష్యులమే!"

"ఏమిటి మీ బాధ ?"

"ఆకలి! ఆకలి!"

పెద్ద మనిషి ఆశ్చర్యపోయి "ఆకలయితే ఏమిటి?" అడిగాడు.

"కడుపులో నొప్పి...బాధ"

"చిత్రంగా ఉందే ! అజీర్తి వల్ల కడుపులో నొప్పి వస్తుంది గాని...ఆకలి వేస్తే కూడా కడుపులో నొప్పి వస్తుందా?"

ఆ ప్రశ్నకి మట్టిలో చీమలూ, మర్రి మీద కాకులు-కారుడ్రైవరూ-కేరుకున్న మేకలూ నిశ్శబ్దమయినారు.

అవును ఆకలి సంగతి ఆ పెద్ద మనిషికి తెలియదు-అయినా ఆ పెద్ద మనిషి [illegible]

ంగయుగాలుగా చాలా మ౦దికి సంగతి. ఆకలి మనిషిని ఇంత ఆశ్చర్యం అనుకొని గి రున గో కూర్చుని డ్రైవరుతో అన్నాడు కారు చప్పుడులో కలిసిపోయింది సర్రున జారి రుని చూస్తూ ఆకలి గొడవ అ ఎపోయారు.

కుపులో ఖడ్గమృగం కొమ్ముతో ఏడుస్తూ-ఆ ఏడుపు ఆపుకోటా పయత్నం చేస్తూ ఉండిపోయారు ఏమలూ కాకులూ-మేకలూ యధా అలంకరించినయ్ కారు మళ్ళీ

నలిగినయ్. కాకులు ఎగిరినయ్-గత్తియన. ఆ మనుషులు మాత్రం కదలలేదు. అందులో ఒకడు కాళ్ళు కడుపు లోకి ముడుచుకుని గర్భస్థ శిశువులా కనిపిస్తునాడు.

మరొకడు అంతవరకూ మోకాళ్ళసందున తల ఇరికించుకొని కూర్చున్నాడు కారు శబ్దానికి ఓంకారం వినియోగిలా తల ఎతాడు.


అదే కారు. అదేవ్యక్తి అదిమాసే సరికి ఆకలి మంటా కోపపు మంటా తలఎత్తి తగ్గుమనిపోయినయ్.

ఆ పెద్ద మనిషి చేతిలో స్టీలు కారియరు ఈ అభాగ్యుడి కళ్ళ ల్లగ్గుల్లో వెన్నెల వెల యేరు అందులో... అందులో... అన్నం... అన్నం... అవును అన్నం... పిండి వంటలు గర్భస్థ శిశువుని తట్టాడు. ప్రమాద కరమైన ప్రసవంలా అతను తల ఎత్తాడు.


# ఆత్మ రక్షణ

(లైసెన్సు అవసరంలేదు)

ల్లుచేయగలిగే 50 గుండ్ల ఆటోమేటిక్ పిస్తోలు మిమ్ములను దొంగలు మరియు మృగాల బారినుండి రక్షిస్తుంది. భయంకరమైన పెద్ద శబ్దముతో కండ్లు మిరు ిలిపే మంటను ప్రసరింపచేస్తుంది.



ల్లరంగు తుపాకి ఖరీదు రూ. 60/- మాత్రమే. తోలుసంచి మరియు 100 ఉచితము.

పోస్టేజి రూ. 7/- మాత్రమే అదనం

దనపు గుండ్లు నూటికి 5 రూ॥లు

GUN METAL (INDIA) CPM

ఇతని కంటికి ఆ కారు గరుడవాహనంలా ఆ పెద్ద మనిషి మహా విష్ణువు స్వరూపమైన మోహినీ కేశవంలా ఆ స్టీలు కారియరు అమృత భాండంలా తోచింది మాయనించి బయట పడిన శిశువులా అతను తన సహచరుని వంక ఆశగా చూశాడు. ఇద్దరి చూపులూ ఆ కారియరు మీద నిల్చినయ్.

ఆ కారియరోదయం- కవి వర్ణిస్తే శరత్కాల చంద్రోదయం కాని అందులో తమ ప్రాణాధారమైన అన్నం ఉంది. అది వాళ్ళిద్దరికీ వందల చంద్రోదయాలు-వేల అన్నపూర్ణ దర్శనాలు. కోటి శుభాకాంతులు

ఆ పెద్ద మనిషి డ్రైవరుని పిలిచి

“సుబ్బయ్యా ఆవిస్తర్లు వేసి వడ్డించు” అని చెప్పాడు.

డ్రైవరు వడ్డించగా ఆ అభాగ్యులిద్దరూ పోటీలుపడ్డట్లు-చెడుగుడు ఆడినట్లు-వంతులు వేసుకుని భోజనం చేయసాగారు. కాకులు నోరు తెరుచుకుని చూస్తున్నాయ్. ఇద్దరూ భోజనం చేసి ఫైరింజను వంక గుడిసెలవాళ్ళు చూసినట్లు ఆ పెద్దమనిషి వంక చూశారు కృతజ్ఞత పూర్వకంగా.

అతని కళ్ళ వెంట ఫైరు వైర్ల నుంచి చివరి నీళ్ళు కారినట్లు నీరు కారుతున్నది.

“అయ్యగారూ ! తమరు ఏడుస్తున్నారా? కార్ల బాబులకు కన్నీళ్ళు రావనుకొన్న మమ్మల్ని క్షమించండి. మమ్మల్ని బతికించినారు సావీ... !! అన్నాడొకడు.

“అయ్యా! ఇంకా మమ్మల్ని గురించి యిశారిస్తున్నారంటే తమరు దరమ పెబువులు ! ఎందుకు బాబూ మా దురదుట్టానికి మీ రింత ఇదై పోతున్నారు?”

“మా కడుపులు నిండినాయిగా బాబూ ! ధర్మ పెబువులు !”

“మీరు దురదృష్ట వంతులు కారు. నేనే దురదృష్టవంతుణ్ణి !”

“అదేంది బాబూ ! ఎగతాలి సేత్తున్నారా?” ఒకడన్నాడు-

“అయ్యగోరూ ? ” అన్నాడు రెండోవాడు.

“అవును నాకు అన్నం తినే అదృష్టం లేదు-ఆకల్ని మర్చిపోయి ఆరేళ్లయింది”

“అదేంది బాబూ?”

“అవును ! నాకు ఏది తిన్నా అరగదు కొబ్బరికాయ నీళ్ళు తాగి అరమైలు నడిస్తేకాని అరగదు.”

దూరాన గుళ్లో ఓంకారం వినిపించింది. జగద్ధాత్రి అన్నపూర్ణ ఏడవలేక నవ్వింది. *

## చందా దారులకు సదవకాశం

ప్రజాతంత్ర మూడుసంవత్సరాలు నిండి నాలుగో సంవత్సరంలో ప్రవేశించిన సందర్భంలో చందాదారులకు ఒక సదవకాశం కల్పించాం. సెప్టెంబరు 30 వ తేదీలోగా, ప్రజాతంత్ర సంవత్సర చందాదారులుగా చేరదలచిన వారు రు. 25/ చెల్లిస్తే పోస్టు ఖర్చులు కూడా మేమేభరిస్తాం. సెప్టెంబరు 4 సంచిక నుంచి పత్రిక వెలను 75 పైసలకు పెంచిన దృష్ట్యా సంవత్సర చందా రు. 38.00 కి పెరిగినందువలన మరి యిది చందాదారులకు సదవకాశమే. ఈ అవకాశాన్ని చందాదారులు సద్వినియోగం చేసుకోగలరని ఆశిస్తున్నాం. గుర్తుంచుకోండి. ఈ అవకాశం సెప్టెంబరు 30 వరకే.